


మన
# ప్రజా శక్తి
తెలుగు దిన పత్రిక
ప్రజా గళమే ..మా కలం

విలేకర్లు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఆర్.సి. ఇంఛార్జ్‌లు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
అనుభవం, కొత్తవారు, ఆసక్తిగలవారు
90303 20743 లో సంప్రదించగలరు

సంపుటి : 01 | సంచిక: 07 | బుధవారం,అక్టోబర్07,2025 | ఎడిటర్ : మెరుగు భరత్ కుమార్ | పేజీలు : 4

## హైదరాబాద్ నగరంలో భారీ వర్షం

- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం
- ఉక్కపోత నుంచి నగరవాసులకు ఊరట, కానీ ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు
- కోఠి, ఖైరతాబాద్, లక్డీకాపూల్ ప్రాంతాల్లో కుండపోత వాన



రోజంతా తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అల్లాడిపోయిన భాగ్యనగర వాసులకు మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ఒక్కసారిగా ఉపశమనాన్నిచ్చింది. అయితే, ఆ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. అరగంట పాటు ఏకధాటిగా దంచికొట్టిన కుండపోత వానకు నగరం అతలాకుతలమైంది.

## జనసంద్రమైన విజయనగరం

- విజయనగరంలో పైడితల్లి జాతర
- అమ్మవారి రూపంలో సిరిమాను పైనుంచి పూజారి ఆశీస్సులు



ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం, విజయనగరం ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం మంగళవారం నాడు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఈ చారిత్రక వేడుకకు లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో విజయనగరం పట్టణం జనసంద్రంగా మారింది. భక్తి పారవశ్యంతో మార్మోగిన జయజయధ్వానాల నడుమ సిరిమాను ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగిందిరాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వంటి పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## స్టాక్ మార్కెట్ల జోరు..

- 82,000కు చేరువలో సెన్సెక్స్
- 136 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్, 30 పాయింట్లు లాభపడిన నిఫ్టీ



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు కూడా లాభాల బాటలో పయనించాయి. ఇవాళ్టి ట్రేడింగ్‌లో సూచీలు సానుకూలంగా ముగిశాయి. ముఖ్యంగా ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ వంటి దిగ్గజ షేర్లలో కొనుగోళ్ల మద్దతు మార్కెట్లకు కలిసొచ్చింది.



## జగన్ రోడ్డు ప్రయాణానికి బ్రేక్

- ఈనెల 9న అనకాపల్లి జిల్లాలో వైఎస్ జగన్ పర్యటన
- మాకవరపాలెంకు రోడ్డు మార్గంలో వచ్చేందుకు అనుమతి నిరాకరణ
- తమిళనాడులో తొక్కిసలాట ఘటనను ప్రస్తావించిన అధికారులు

**అమరావతి,అక్టోబర్07**

వైసీపీ అధినేత జగన్ అనకాపల్లి జిల్లా పర్యటనకు సంబంధించి పోలీసులు కీలక సూచనలు చేశారు. ప్రజాభద్రత, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఆయన రోడ్డు మార్గంలో ప్రయాణించేందుకు అనుమతి నిరాకరించారు. కేవలం హెలికాప్టర్‌లో మాత్రమే పర్యటనకు రావాలని స్పష్టం చేశారు.వివరాల్లోకి వెళితే, జగన్ ఈ నెల 9వ తేదీన అనకాపల్లి జిల్లాలోని మాకవరపాలెంలో పర్యటించాల్సి ఉంది.ఈ పర్యటన కోసం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి మాకవరపాలెం వరకు సుమారు 63 కిలోమీటర్ల మేర రోడ్డు మార్గంలో ప్రయాణించేందుకు వైసీపీ నేతలు పోలీసుల అనుమతి కోరారు.

## పార్టీ పరంగా మహేశ్ కుమార్ గౌడ్ ఇచ్చిన
# ఆదేశాలు పాటిస్తాం

### ఆ మంత్రి నాపై చేసిన వ్యాఖ్యలకు స్పందించను

- పొన్నం మాదిరిగా తాను అహంకారంగా మాట్లాడనన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్
- అడ్లూరి వ్యాఖ్యలపై స్పందించబోనన్న పొన్నం ప్రభాకర్
- పీసీసీ చీఫ్ నాతో మాట్లాడారు.. అదే ఫైనల్: మంత్రి పొన్నం



**హైదరాబాద్,అక్టోబర్07**

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తనను అహంకారిగా అభివర్ణిస్తూ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తనతో మాట్లాడారని, ఆయనతో జరిగిన సంభాషణే ఫైనల్ అని పొన్నం తెలిపారు.రహ్మత్ నగర్ సమావేశంలో చోటుచేసుకున్న విషయాలను పీసీసీ అధ్యక్షుడికి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలపై తాను స్పందించబోనని ఆయన స్పష్టం చేశారు. పార్టీ పరంగా మహేశ్ కుమార్ గౌడ్ ఇచ్చిన ఆదేశాలను తప్పకుండా పాటిస్తానని ఆయన అన్నారు.ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్‌తో విభేదాల గురించి ప్రశ్నించగా అడ్లూరి లక్ష్మణ్ తీవ్రంగా స్పందించారు. పొన్నం మాదిరిగా అహంకారపూరితంగా మాట్లాడటం తనకు రాదని ఆయన అన్నారు. పొన్నం తన వైఖరిని మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు ఆయన బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. త్వరలోనే పార్టీ పెద్దలను కలుస్తానని కూడా ఆయన తెలిపారు.

## డ్రైవర్ల పరధ్యానం
# ప్రాణాలకే ముప్పు

- సీపీ సజ్జనార్ సీరియస్ వార్నింగ్
- డ్రైవింగ్‌లో ఫోన్ వాడే వారిపై కఠిన చర్యలు తప్పవన్న సీపీ సజ్జనార్



**హైదరాబాద్,అక్టోబర్07**

వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్‌లో వీడియోలు చూడటం, చెవిలో ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని కబుర్లలో మునిగిపోవడం వంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు ఇకపై చెక్ పెట్టాలని హైదరాబాద్ పోలీసులు నిర్ణయించారు. ఇలాంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీవ్రంగా హెచ్చరించారు.

## స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాకారం

### జనవరి 1 నాటికి రాష్ట్రాన్ని జీరో వేస్ట్ గమ్యానికి చేర్చడమే లక్ష్యం



**హైదరాబాద్,అక్టోబర్07**

రాష్ట్రంలో పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులని, వారిని చూస్తుంటే ఆపరేషన్ సిందూర్ వీరులు గుర్తుకొస్తున్నారని సీఎం చంద్రబాబు కొనియాడారు. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర కల సాకారమవుతుందని, ఈ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



## రేషన్ కార్డులపై ఏపీ ప్రభుత్వం
# కీలక నిర్ణయం

- మూడు నెలలు రేషన్ తీసుకోకపోతే కార్డు రద్దు చేస్తున్న అధికారులు
- ఈ-కేవైసీ పూర్తి చేయని వారి స్మార్ట్ కార్డుల నిలిపివేత

**అమరావతి,అక్టోబర్07**

ఏపీలో రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం కీలక హెచ్చరికలు జారీ చేసింది. వరుసగా మూడు నెలలపాటు రేషన్ సరుకులు తీసుకోకపోయినా, ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయకపోయినా వారి కార్డులు రద్దు కానున్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటంతో పాటు, అనర్హులను ఏరివేసేందుకు ప్రభుత్వం ఈ కఠిన నిబంధనలను అమలు చేస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత తీసుకువచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ-కేవైసీని తప్పనిసరి చేశాయి.ఈ ప్రక్రియను పూర్తి చేయని వారి స్మార్ట్ కార్డులను అధికారులు నిలిపివేస్తున్నారు.

## వాణిజ్య లెక్కల్ని తలకిందులు
# చేస్తున్న టారిఫ్‌లు

### టారిఫ్‌ల అనిశ్చితి కారణంగా వాణిజ్యపరమైన అంచనాలు మారిపోతున్నాయన్న జైశంకర్

- ప్రపంచ దేశాలు ప్రతి అంశాన్ని ఆయుధంగా మలుచుకుంటున్నాయని ఆందోళన
- తమకు జాతీయ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టీకరణ




**న్యూఢిల్లీ,అక్టోబర్07**

ప్రపంచవ్యాప్తంగా టారిఫ్‌లలో (సుంకాలు) నెలకొన్న అస్థిరత అంతర్జాతీయ వాణిజ్య సమీకరణాలను పూర్తిగా తలకిందులు చేస్తోందని భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. అమెరికా వాణిజ్య విధానాల వల్ల తలెత్తిన ఆర్థిక అనిశ్చితిని ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జెఎన్‌యూ) నిర్వహించిన 'అరావళి సదస్సు'లో ఆయన ప్రసంగిస్తూ... మారుతున్న ప్రపంచ రాజకీయ పరిస్థితులు, వాటి వ్యూహాత్మక పరిణామాలపై తన విశ్లేషణను పంచుకున్నారు.

## క్రిప్టోపై కేంద్రం కీలక ప్రకటన

- ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలను ప్రోత్సహించేది లేదని కేంద్రం స్పష్టీకరణ
- ఆర్‌బీఐ గ్యారెంటీతో త్వరలో డిజిటల్ కరెన్సీ



**న్యూఢిల్లీ,అక్టోబర్07**

దేశంలో క్రిప్టోకరెన్సీ భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వం మరోసారి తన వైఖరిని స్పష్టం చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) లేదా దేశీయ కరెన్సీ వంటి ఎలాంటి ఆధారం లేని ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలను తాము ప్రోత్సహించబోమని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తేల్చిచెప్పారు.దీనికి ప్రత్యామ్నాయంగా ఆర్‌బీఐ గ్యారెంటీతో కూడిన అధికారిక డిజిటల్ కరెన్సీని త్వరలోనే తీసుకురానున్నట్లు ప్రకటించారు.దోహాలో పర్యటిస్తున్న సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ "ఎలాంటి సార్వభౌమ లేదా ఆస్తిపరమైన మద్దతు లేని క్రిప్టోకరెన్సీలను మేం ప్రోత్సహించడం లేదు.

## ఇద్దరు ఏపీ యువకులకు
# ఎన్‌ఎస్‌ఎస్ అవార్డులు

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డుల స్వీకారం

**న్యూఢిల్లీ,అక్టోబర్07**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు యువ ప్రతిభావంతులు జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) అవార్డును గెలుచుకుని రాష్ట్ర కీర్తిని దేశవ్యాప్తంగా చాటారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా 2022%-%23 సంవత్సరానికి సంబంధించిన 'మై భారత్ %-% ఎన్‌ఎస్‌ఎస్ అవార్డులు' అందుకున్నారు.



# విద్యుత్ షాక్ తో నాలుగు పాడి గేదలు మృతి



**మన ప్రజాశక్తి/ అక్టోబర్ 7/ అడవిదేవులపల్లి :**

అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని అయ్యవారికుంట సమీపంలో అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన కలకొండ బిక్షం,కొత్ర మట్టయ్య,దాసరి సైదయ్య,రావుల శ్రీనులకు చెందిన 4 పాడి గేదెలు, విద్యుత్ షాక్ గురై మృతి చెందడం జరిగింది. సుమారు 2 లక్షల దాకా ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు.సంబంధిత అధికారులు స్పందించి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు

# మిషన్ భగీరథ పైప్ లైన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మన ప్రజాశక్తి,నల్లగొండ అక్టోబర్ 7:**

ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా దేవరకొండ డివిజన్,డిండి మండలం, కందుకూరు వాగులో మిషన్ భగీరథ పైప్ లైన్లు దెబ్బతినగా నీటి సరఫరా నిలిచిపోయిన గ్రామాలకు ప్రత్యామ్నాయ పద్ధతిలో ట్యాంకర్లు, బోర్ల ద్వారా తాగు నీటిని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.మంగళవారం ఆమె కందుకూరు వాగులో దెబ్బతిన్న మిషన్ భగీరథ పైప్ లైన్ స్థలాన్ని పరిశీలించారు.మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా అధికారులతో సమస్యను అడిగి తెలుసుకున్నారు.చందంపేట, దిండి మండలాలలోని 92 గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ పైప్ లైన్ భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్నదని , అందువల్ల చందంపేట, డిండి మండలాలలోని గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయిందని, నీటి ప్రవాహం తగ్గిన వెంటనే పైపులైన్లను పునరుద్ధరిస్తామని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ జిల్లా కలెక్టర్ కు వివరించారు. వాగులో వరద నీరు తగ్గిన వెంటనే పైప్ లైన్లను పునరుద్ధరించాలని, అప్పటివరకు ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా తాగునీటి ట్యాంకర్లు, బోర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని దేవరకొండ ఆర్డిఓ ను ఆదేశించారు. పైప్ లైన్ ల మరమ్మతు, పునరుద్ధరణకు తీసుకునే సమయం, పై నుండి నీటి ప్రవాహం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ డిండి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరికృష్ణతో ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులు, సీజనల్ వ్యాధులు, ఓపి, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు తప్పనిసరిగా వారి పరిధిలోని పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను సందర్శించి పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు వైద్య ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది తక్కువగా ఉన్నారని, సిబ్బందిని కేటాయించాలని డాక్టర్ హరికృష్ణ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఇందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా



స్పందించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల ఉన్న ముళ్ళపొదలు, చెట్లను తొలగించాలని ఎంపీడీవోను,తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు .ఈ సందర్భంగా కలెక్టర్ పేషెంట్లతో మాట్లాడుతూ వివరాలను అడిగి తెలుసుకున్నారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఐటిఐ ని సందర్శించి భవన నిర్మాణం, ఫ్లోరింగ్ పరిశీలించారు. లీకేజీలు కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.దేవరకొండ ఆర్ డి ఓరమణారెడ్డి, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు లక్ష్మీనారాయణ,మహమ్మద్ అక్తర్,నగేష్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ బేషరతుగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి, మాదిగ జాతికి క్షమాపణ చెప్పాలి

**- జగిత్యాల జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు, ఎం ఆర్ పి ఎస్ మాజీ జిల్లా కన్వీనర్ దుమాల రాజ్ కుమార్.**



**జగిత్యాల పట్టణం (మన ప్రజాశక్తి ప్రతినిధి) అక్టోబర్ 7**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మంత్రుల ప్రెస్ మీట్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టీ, మైనారిటీ,సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి.లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పరిణామాలకు బాధ్యత వహించాలి.నిన్ను ఎక్కడి కక్కడ అడ్డుకుంటం,మీ ఇల్లును ముట్టడిస్తాం,నోరు అదుపులో పెట్టుకో జాగ్రత్త,మాదిగ జాతి ఓట్లతోనే నువ్వు మంత్రివి అయ్యావు అని గుర్తు చేస్తూ హెచ్చరిస్తున్నాం అని ఈ సందర్భంగా తెలిపారు.

# మాల మహానాడు మండల కమిటీ ఎన్నిక

**- కమిటీకి నియామక పత్రాలు అందిస్తున్న జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి**

**మన ప్రజాశక్తి/అక్టోబర్ 7/ అడవిదేవులపల్లి :**

అడవిదేవులపల్లి మండలంలో మాల మహానాడు మండల కమిటీ తేదీ 6-10-2025 న సాయంత్రం 6 గంటలకు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్ని కోవడం జరిగింది అధ్యక్షుడిగా మండల సైదులు గౌరవ అధ్యక్షుడిగా పురం మారయ్య ప్రధాన కార్యదర్శిగా హరి నారాయణ సహాయ కార్యదర్శిగా చప్పిడి శ్రావణ్ (%యూజీదీ%) ఉపాధ్యక్షులుగా మద్దెల అనిల్ మరియు తాళ్లపల్లి నగేష్ కోశాధికారిగా పరిక రాంబాబు , మిర్యాలగూడ డివిజన్ ఉపాధ్యక్షులుగా రేగులగడ్డ ఆంజనేయులు , మరియు మిర్యాలగూడ నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా బైరం సైదులు ను మరియు కమిటీ సభ్యులుగా చీనేని రాంబాబు, బైరం శివ, పెరుమాల్ల అంజయ్య, బైరం లింగయ్యను ఏకగ్రీవంగా కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది , ముఖ్య అతిథులుగా మాల మహానాడు జాతి అధ్యక్షులు తాళ్లపల్లి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైరం నర్సయ్య రాష్ట్ర మీడియా ఇన్చార్జి పెరుమాళ్ళ ధనమ్మ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు బొప్పని నగేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూతం అర్జున్ జిల్లా కార్యదర్శి పెరుమాళ్ల శీను జిల్లా మాల మహానాడు



నాయకులు బైరం దయానంద్ పల్లా సుదర్శన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యి ఈ కార్యక్రమమును జయప్రదం చేసి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినది

# సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ




**జగిత్యాల పట్టణం (మన ప్రజాశక్తి ప్రతినిధి) సెప్టెంబర్7**

సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భుషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడిని నిరసిస్తూ మంగళవారం విధులు బహిష్కరించిన జగిత్యాల బార్ అసోసియేషన్ న్యాయవాదులు.అలాగే ఐఎల్పిఎ డిస్ట్రిక్ట్ బాడీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టినారు.ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జగిత్యాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాచకొండ శ్రీరాములు,జగిత్యాల డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మగ్గిడి నర్సయ్య, కుంచాల రామకృష్ణ జగిత్యాల డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ, గుగ్గిల్ల రాజేందర్ ఐఎల్పిఎ జగిత్యాల డిస్ట్రిక్ట్ ట్రెసరర్, జగిత్యాల జిల్లా కోర్ట్ న్యాయవాదులు బిరుదుల లక్ష్మన్,అనుమాండ్ల భీమయ్య,కరుణాకర్,పొలంపెల్లి లక్ష్మన్, మామిడిపల్లి నందకిషోర్, అక్బర్ ఇట్టి నిరసనలో పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ





**- డిఈఓ-బిక్షపతి**

**మన ప్రజాశక్తి,మిర్యాలగూడ అక్టోబర్ 7:**

జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి మండలంలోని కేజీబీవీ పాఠశాల అవంతిపురంలో ఆకస్మికంగా తనిఖీ చేసి పదవ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణను , విద్యార్థులకు అందించాల్సిన ఆహార పదార్థాల నాణ్యతను కూరగాయలను పరిశీలించడం జరిగింది. భోజన విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. అదేవిధంగా 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం ,సాయంత్రం పూట ప్రత్యేక తరగతులు నిర్వహించి ఈ సంవత్సరం మంచి ఫలితాలను సాధించేటట్లు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు.ప్రతి విద్యార్థిని పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి అందరికీ నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు,పాఠశాల ప్రత్యేక అధికారిని పార్వతి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా జీవితంలో అభిప్రాయాలు వెల్లడించేటప్పుడు బాధ్యతా యుతంగా వ్యవహరించాలి

**జగిత్యాల పట్టణం(మన ప్రజాశక్తి ప్రతినిధి) సెప్టెంబర్7**

ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కించపరిచినట్టు సంభాషించటం దురదృష్టకరం. అటువంటి వ్యాఖ్యలు చేసి ఉండాల్సింది కాదు.కొన్ని సందర్భాల్లో మాట జారవచ్చు ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడం హుందాతనం తెలియజేస్తుంది సమాజంలో దళితులకు అగౌరవం, అభద్రత రానివ్వకూడదు.పొన్నం ప్రభాకర్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటే గౌరవం ఉంటుంది. పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు దురదృష్టకరం. బాధ్యతాయుత పదవిలో ఉన్నప్పుడు జాగ్రత్తగా బాధ్యతతో భావాలు వ్యక్తం చేయాలి.దళిత సమాజాన్ని, నిమ్న వర్గాలను కించపరిచేవిదమైన భావాలు రాకుండా చూసుకోవాలి.

# సుడిదోమ వరి పంటకు ప్రమాదం రైతు సోదరులు జాగ్రత్తలు తీసుకోవాలి

**- ఆగ్రోస్ రైతు సేవకేంద్రం పెంబట్ల మహేష్**

**సారంగాపూర్ మండలం (మన ప్రజాశక్తి ప్రతినిధి)**

అక్టోబర్ 7దోమపోటు అనేది వరిపంటను ఆశించే ఒక ప్రమాదకరమైన తెగులు, దీనిని సుడిదోమ అని కూడా అంటారు. ఇది వరి చేలను పసుపు రంగులోకి మార్చి, ఎండిపోయేలా చేస్తుంది, ఫలితంగా దిగుబడి తగ్గుతుంది. ఈ తెగులు ఎక్కువగా వాతావరణంలో తేమ శాతం ఎక్కువగా ఉన్నప్పుడు, పొలానికి గాలి, వెలుతురు తగలకపోయినప్పుడు, అధికంగా యూరియా వాడినప్పుడు వస్తుంది. దోమపోటును నివారించడానికి పొలంలో నీటిని తీసివేయడం, గాలి, వెలుతురు బాగా తగిలేలా కాలిబాటలు ఏర్పాటు చేసుకోవడం, సిఫారసు మేరకు పొటాష్, జింక్ ఎరువులను వాడటం వంటి చర్యలు తీసుకోవాలి.దోమపోటు లక్షణాలు వరి చేని ఆకులు పసుపు రంగులోకి మారి ఎండిపోతాయి, పైరుకు దిగుబడి తగ్గిపోతుంది. దోమపోటు నివారణ చర్యలు పొలంలో గాలి, వెలుతురు ఉండేలా చూడాలి: పొలంలో కాలిబాటలు లేదా దారులు తీయడం ద్వారా గాలి, వెలుతురు బాగా తగిలేలా చేయాలి. దీనివల్ల దోమలు ఉత్పత్తి కాకుండా నివారించవచ్చు. నీటి యాజమాన్యం: పొలంలో నీరు అధికంగా నిలిచి ఉండకుండా చూసుకోవాలి. ఎరువుల యాజమాన్యం: పొలానికి అవసరమైన మేరకు సిఫారసు చేసిన పొటాష్, జింక్ ఎరువులను వాడాలి. అధిక యూరియా వాడకాన్ని నివారించాలి: మోతాదుకు మించి యూరియా వాడటం వల్ల చేను ఏపుగా పెరిగి, దోమపోటుకు ఆస్కారం



కలుగుతుంది.పసుపు రంగు జిగురు అట్టలు: ఎకరానికి 10-12 పసుపు రంగు జిగురు అట్టలను పొలంలో ఏర్పాటు చేయడం ద్వారా దోమల సమూహాలను నియంత్రించవచ్చు.

మన ప్రజాశక్తి తెలుగు దిన పత్రిక

# 42 శాతం ఇచ్చిన రిజర్వేషన్లను జీర్ణించుకోలే




**- అనగాతొక్కుతున్న రెడ్డి సంఘాలు - సాయిని యాదగిరి**

**మన ప్రజాశక్తి,వలిగొండ అక్టోబర్ 7:**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమ నేత బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న పిలుపుమేరకు వలిగొండ అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ, బీసీలు వలిగొండ బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు వారు మాట్లాడుతూ బీసీలమంతా గత సంవత్సరాల నుండి పోరాటం చేసి సాధించుకున్న 42 శాతం రిజర్వేషన్లను తగ్గించాలని, రెడ్డి సంఘం నేతలు అడుగడుగునా అడ్డుకుంటున్న విషయం మీకు తెలిసినదే, ఇలాంటి సమయంలో బీసీలను 42 శాతం రిజర్వేషన్ లు రక్షించుకోవడానికిక్షేత్రస్థాయిలో ప్రజాఉద్యమానికిపూనుకోవాల్సిన అవసరం ఏర్పడింది, రెడ్డి సంఘం వారు వేసిన రిజర్వేషన్ల వ్యతిరేక పిటిషన్ ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో విచారణకు రానున్నది కావున ఈ అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని బీసీ జాతినీ అవమానిస్తూ, మనకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటను అడ్డుకుంటున్న రిజర్వేషన్ వ్యతిరేకులకు బుద్ధి చెప్పడానికి ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమం సిపిఎం గర్దాసు నరసింహ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుబ్బ దానయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ మాదిగ, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, సిపిఎం నాయకులు కొండూరు సత్తయ్య, భవన నిర్మాణ కార్మికుల జిల్లా నాయకులు రాధారపు మల్లేశం, బొడిగె నవీన్, ఆలకుంట్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**మన ప్రజాశక్తి,నల్లగొండ అక్టోబర్ 7:**
రామాయణ మహా కావ్యాన్ని లిఖించి అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఏ. ఓ శ్రీనివాస్, యస్బి డీఎస్పీ మల్లారెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,ఆర్.ఐ సంతోష్,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి



**అడవిదేవులపల్లి /అక్టోబర్ 07 (మన ప్రజాశక్తి)**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు తదనంతరం సమాచార హక్కు చట్టం 2005 వారోత్సవాలు ఆర్.టి.ఐ వీక్ వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రాగ్య నాయక్,స్థానిక ఎస్ఐ శేఖర్, ఎంపీడీవో మాతంగి రమేష్, ఎంపీఓ మోసిన్ బిన్ అహ్మద్, మండల విద్యాధికారి వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిమాచల్‌లో ఘోర ప్రమాదం..

హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బిలాస్‌పూర్ జిల్లాలో కొండచరియలు విరిగిపడటంతో ఓ టూరిస్టు బస్సు ధ్వంసమై 18 మంది దుర్మరణం చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో దాదాపు 35 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి, శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీస్తున్నారు.

# ఇంటర్నెట్ అందుబాటులో లేనప్పుడు యూపీఐ పేమెంట్ ఎలా చేయాలి..?

- ఆఫ్‌లైన్ యూపీఐ పేమెంట్ అంటే ఏమిటి...?
- ఆఫ్‌లైన్ సేవ కోసం రిజిస్ట్రేషన్ ఎలా చేసుకోవాలి..?
- ఆఫ్‌లైన్‌లో పేమెంట్స్ చేయడం ఎలా...?

**(మన ప్రజాశక్తి)**
నేటి డిజిటల్ యుగంలో ప్రపంచంలో యూపీఐ లావాదేవీలు ఒక సాధారణ విషయంగా మారాయి.గూగుల్ పే,ఫోన్ పే, పేటీఎం వంటి యాప్‌ల ద్వారా కొన్ని సెకన్లలోనే డబ్బును పంపించడం,స్వీకరించడంజరుగుతోంది.అయితే , ఈ ట్రాన్సాక్షన్స్‌కి తప్పనిసరిగా ఇంటర్నెట్ కనెక్షన్అవసరం.మరి,ఇంటర్నెట్ అందుబాటులో లేనప్పుడు,స్మార్ట్‌ఫోన్‌లో డేటాఅయిపోయినప్పుడు అత్యవసరంగా పేమెంట్ చేయాలంటే ఏం చేయాలి? దీనికోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పి సి ఐ) ఒక సులభమైన ఆఫ్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది.దీని గురించి పూర్తి వివరాలు ఇలా తెలుసుకుందాం.

### ఆఫ్‌లైన్ యూపీఐ పేమెంట్ అంటే ఏమిటి...?

ఇంటర్నెట్ లేకుండా కేవలం ఫోన్ దయలర్ ద్వారా యు ఎస్ ఎస్ డి టెక్నాలజీని ఉపయోగించి చేసే యూపీఐ లావాదేవీలను ఆఫ్‌లైన్ యూపీఐ పేమెంట్ అంటారు. దీనికోసం (లి99చ)అనే ప్రత్యేకమైన దయల్ కోడ్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది.ఈ (లి99చ)సేవ దేశంలోని 83 ప్రముఖ బ్యాంకులతో కనెక్ట్అయిఉంది.అంతేకాకుండా, ఇది 13 భాషల్లో అందుబాటులో ఉంది.

### ఆఫ్‌లైన్ సేవ కోసం రిజిస్ట్రేషన్ ఇలా చేసుకోవాలి...!

ఆఫ్‌లైన్ ద్వారా యూపీఐ సేవలను ఉపయోగించుకోవాలంటే, ముందుగా మీ మొబైల్ నంబర్‌ను రిజిస్టర్ చేసుకోవాలి.మీ బ్యాంకుతో రిజిస్టర్ అయి ఉన్న మొబైల్ నంబర్ నుంచి లి99చ దయల్ చేయండి.తదుపరి ఆప్షన్‌లో మీకు కావాల్సిన భాషను ఎంచుకోండి.ఇప్పుడు మీ బ్యాంకు పేరు లేదా ఐఎఫ్ ఎస్ సి కోడ్ మొదటి నాలుగు అంకెలు ఎంటర్ చేయాలి.మీ మొబైల్ నంబర్‌కు లింక్ అయి ఉన్న బ్యాంకు ఖాతాల జాబితా కనిపిస్తుంది .వాటిలో మీరుఉపయోగించాలనుకునేఖాతానుఎంచుకోండి.చివరగా,మీ డెబిట్ కార్డు చివరి ఆరు అంకెలు తర్వాత ఎక్స్‌పైరీ డేట్‌ను ఎంటర్ చేయాలి.ఈ ప్రక్రియ పూర్తయితే, ఆఫ్‌లైన్ యూపీఐ సేవలకు మీ మొబైల్ నంబర్ రిజిస్టర్ అయినట్లే.

### ఆఫ్‌లైన్‌లో పేమెంట్స్ చేయడం ఎలా...?

రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత, ఇంటర్నెట్ లేనప్పుడు కూడా ఇలా పేమెంట్స్ చేయొచ్చు. రిజిస్టర్ అయిన మొబైల్ నుంచి (లి99చ)డయల్ చేయండి. తర్వాత స్క్రీన్‌పై వచ్చే ఆప్షన్స్‌లో,డబ్బు పంపడంకోసం 1ని ఎంటర్ చేయాలి.ఎవరికైతే డబ్బు పంపాలో వారి యూపీఐ ఐడీ,ఫోన్ నంబర్, బ్యాంకు ఖాతా వివరాలను ఎంటర్ చేయాలి. తర్వాత మీరు పంపాలనుకుంటున్న మొత్తాన్ని ఎంటర్ చేయండి.ఆ తర్వాత మీ యూపీఐ పిన్‌ను ఎంటర్ చేసి నిర్ధారించండి.అంతే నెట్‌వర్క్ ఉన్నంతవరకు,ఇంటర్నెట్ అవసరం లేకుండానే అవతలి వ్యక్తికి పేమెంట్ విజయవంతంగా చేరుతుంది.

**ముఖ్య గమనిక..**
**ఆఫ్‌లైన్‌లో చేసే ప్రతి ట్రాన్సాక్షన్‌కు వినియోగదారుడికి రూ.0.50 (50 పైసలు) చార్జ్ అవుతుంది. అత్యవసర పరిస్థితుల్లో ఈ సేవ ఎంతగానో ఉపయోగపడుతుంది.**

# ప్రభుత్వం భూముల పట్ల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి

**కరీంనగర్ జిల్లా//గంగాధర మండలం,అక్టోబర్07,(మన ప్రజాశక్తి)**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గంగాధర మండలానికి చెందిన గట్టుబుత్కూర్ గ్రామనికి చెందిన సర్వే నెంబర్ 1160 లోని విస్తీర్ణం 155 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమి లో గుట్టలు ఉన్నాయి. గుట్టను అనుకోని క్రింది భాగం లో కొంత ప్రభుత్వ ఖాళీ స్థలం లో అక్రమంగా నివాస గృహం ఏర్పాటు చేసుకున్నారు. ఇట్టి విషయం పై గ్రామంలోని కొందరు వ్యక్తులు గంగాధర తహసీల్దార్ అనుపమ రావు కి గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమి కబ్జా గురి అయింది 04-08-2025 రోజున ఫిరియదు చేసినారు. ఆమె బదిలీ పై వెళ్లగా నూతన తహసీల్దార్ అంబటి రజిత గంగాధర తహసీల్దార్ గా బాధ్యతలు చెప్పట్టిన తరువాత మళ్ళీ గ్రామనికి చెందిన వ్యక్తులు గతం లో ఫిరియదు ఇచ్చిన విషయం తెలిపినారు. ఫిరియదు ఇచ్చి 2 నేలాలు కాలం అయినప్పట్టికి ఎలాంటి ప్రయోజనం లేదు అని ఫిరియదు దారులు తెలుపుతున్నారు.ప్రభుత్వం భూమి కబ్జా కి గురి అయినా అధికారులు ఎం పట్టనట్టు ఉంటున్నారు అని ప్రజలు వాపోతున్నారు.ప్రభుత్వ భూముల పట్ల అధికారులు ఇంత నిర్లక్ష్యం గా వ్యవహరించడం సరి కాదు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం



చేస్తున్నారు.కార్యాలయానికి వెళ్ళినప్పుల్ల రేపు ఇన్స్పెక్షన్ వస్తాం అని చెప్పడం తప్ప వచ్చి స్థలని విక్షంచడం మాత్రం లేదు అని ప్రజలు తెలిపినారు. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూముల పట్ల ఇదే నిర్లక్ష్య వైకరితో ఉంటే రాబోయే రోజుల్లో ఎంతోమంది భూ దళారులు ప్రభుత్వ భూములు కనబడకుండా చేసే అవకాశం ఎంతైనా ఉంది అని ప్రజలు వెల్లడించారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు దీనిపై తగు చర్య తీసుకోవాలి అలాగే ప్రభుత్వ ఆస్తులని కబ్జా కాకుండా కాపాడాలి అని ప్రజలు కోరారు.

# పచ్చని చేలల్లో ఆయుధ కుంపటి

%ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెంలో నేవీ విభాగానికి అవసరమైన ఆయుధాల డిపోను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. నేవీ ఆయుధ డిపో పేరుతో చేస్తున్న భూ సేకరణను వెంటనే నిలిపివేయాలని, అటవీ హక్కుల చట్టం, పీసా చట్టం, గ్రామసభల తీర్మానాలను గౌరవించాలని ప్రజలు కోరుతున్నారు. తమ గ్రామంలో డిపో వద్దని, ప్రత్యామ్నాయ ప్రదేశంలో పెట్టమని వారు వేడుకొంటున్నారు. సానుకూల స్పందన కొరవడడంతో ప్రభుత్వానికి, ఆదివాసీలకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెంలో 1160 ఎకరాల్లో నేవీ ఆయుధ డిపో ఏర్పాటు చేయనున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జిల్లా కలెక్టర్ ప్రకటించారు. గత వైసిపి ప్రభుత్వం ఇందుకు పూనుకుంది. వారి హయాంలో రెండు సార్లు పీసా గ్రామసభలు జరిపారు. ఆ సందర్భంగా అక్కడి ప్రజలందరూ ముక్త కంఠంతో వ్యతిరేకించారు. నాటి వైసిపి ప్రతిపాదనను తెలగుదేశం, ప్రస్తుత జనసేన ఎమ్మెల్యే సైతం అప్పుడు వ్యతిరేకించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే మరోసారి పీసా గ్రామసభ జరిపారు. ప్రజలు గతంలోవలె తీవ్రంగా వ్యతిరేకించడంతో ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఆయుధ డిపో పెట్టబోమని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రకటించారు. ఇప్పుడు ప్లేట్ ఫిరాయించారు. నేవీ అధికారులు మాత్రం ప్రజల ఆమోదంతోనే భూములు సేకరించాలని చెప్తున్నారు.ఈ డిపోను 1160 ఎకరాల్లో 35 ఎకరాల్లో నిర్మిస్తారని, మిగిలిన భాగంలో పాఠశాల, ఆసుపత్రి, సిబ్బంది క్వార్టర్స్ నిర్మిస్తామని చెబుతున్నారు. ఇది పదేళ్ళకు పూర్తవుతుందని, ప్రత్యక్షంగా 2 వేల మందికి, పరోక్షంగా 10 వేల మందికి ఉపాధి కల్పిస్తుందని అంకెల గారడీ చేస్తున్నారు. స్థానికులకే ఉపాధి అవకాశాలు, పూర్తి స్థాయిలో పునరావాసం, భూమి పరిహారం, ఇల్లుకు ఇల్లు, ప్యాకేజీ ఇస్తామని మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టులో నిర్వాసితులైన లక్ష కుటుంబాల్లో కేవలం 10 వేల కుటుంబాలకు కూడా పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించలేదు. పోలవరం నిర్వాసితులకు నేటికీ ప్యాకేజీ దక్కక, ఇళ్లు పూర్తికాక, పూరైన కాలనీల్లో మౌలిక వసతులు లేక, కాలనీల్లో నిర్వాసితులకు చేసుకొనేందుకు పనులు, ఉపాధి లేక అల్లాడుతున్నారు. ప్రభుత్వమే బాధ్యత వహిస్తున్న జాతీయ ప్రాజెక్టు నిర్వాసితుల పరిస్థితే ఈ విధంగా ఉంటే%ా%ఆయుధ పరిశ్రమ విషయంలో నేవీ అధికారులు అక్కడి ప్రజలను పట్టించుకుంటారా అనే అనుమానాలు ప్రజలకున్నాయి.ఏలూరు ఏజెన్సీ 5వ షెడ్యూల్లో పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, కుకునూరు, వేలేరుపాడు మండలాలున్నాయి. ఇందులో పోలవరం ప్రాజెక్టు వల్ల కుకునూరు, వేలేరుపాడు మండలాలు కొద్ది కాలంలో కనుమరుగు కానున్నాయి. ఈ మండలాల్లో ప్రజలకు బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో పునరావాసం కల్పిస్తున్నారు. దీనికితోడు అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా వారికి ఇక్కడే పునరావాసం కల్పించనున్నారు.ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు పేరుతో, జల్లేరు రిజర్వాయర్ పేరుతో, అభయారణ్యం పేరుతో, బొగ్గు గనుల పేరుతో అడవి బిడ్డలను ఆ ప్రాంతం నుండి దూరం చేస్తున్నారు. జాతీయ రహదారి 666ను ఈ ప్రాంతంలోనే నిర్మిస్తున్నారు. అభివృద్ధి పేరుతో చేపట్టే కార్యక్రమాలన్నింటినీ ఏజెన్సీ ప్రాంతంలోనే సాగిస్తున్నారు. ఆదివాసీ గిరిజనుల్ని సమిధలుగా మారుస్తున్నారు. బందెలదొడ్డిలో పశువుల మందల్ని కుక్కిన పద్ధతిలో ఈ కొద్దిపాటి ప్రాంతంలోనే ఆదివాసీలను ఇరికించాలని చూస్తున్నారు. లేదా ఈ ప్రాంతం నుండి తరిమేయాలని ప్రభుత్వాలు చూస్తున్నాయి. తద్వారా వారి బతుకుల్ని నాశనం చేస్తున్నారు. పీసా గ్రామసభల తీర్మానం సుప్రీంకోర్టు తీర్పుతో సమానం. ప్రజల అంగీకారం లేకుండా భూసేకరణ చేయరాదు. షెడ్యూల్ ఏరియా చట్టాలను, పీసా గ్రామ సభల తీర్మానాలను ప్రభుత్వం గౌరవించాలి. ఆయుధ డిపో నిర్మాణాన్ని ఉపసంహరించుకోవాలి. గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలి.పచ్చని జీలుగుమిల్లి మండలం వ్యవసాయ రంగంలో ముందుంది. ఇక్కడ రెండు పంటలు (పామాయిల్, పొగాకు, వేరుశనగ, వరి, మిర్చి తదితరాలు) పండిస్తున్నారు. ఇటువంటి సారవంతమైన భూములను ఇచ్చేది లేదని గిరిజనులు, పేదలు ముక్త కంఠంతో చెబుతున్నా ప్రభుత్వం మొండిగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. చిత్రమేమిటంటే భూసేకరణ పూర్తయిందని జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారు. ఈ ప్రాంతంలోనే అటవీ భూములున్నాయి. అవి ప్రతిపాదిత జాతీయ రహదారికి చేరువుగా ఉన్నాయి. వాటిలో ఆయుధ డిపో నిర్మాణం చేపట్టవచ్చు. కావున ప్రత్యామ్నాయ ప్రాంతంలో డిపోను నిర్మించాలని, వంకావారిగూడెంలో ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఈ డిపోను నిర్మించవద్దని ప్రజలు శాంతియుతంగా సాగిస్తున్న ఆందోళనలను అణచివేసేందుకు ఈ ప్రాంతంలో 144, 30 సెక్షన్లు విధించారు. అయినా తహశీల్దార్‌కు సామూహిక వినతిపత్రాన్ని అందజేసేందుకు అవకాశం ఇవ్వమని డిఎస్పీని కోరగా నక్సల్స్ ప్రమాదం ఉందనే సాకుతో ఆందోళనకు అనుమతిని నిరాకరించారు.



# జాతిరత్నాలు కంటే రెట్టింపు నవ్వులు

ప్రియదర్శి, నిహారిక ఎన్ఎమ్, విష్ణు ఓఐ, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్న చిత్రం 'మిత్ర మండలి'. ఈ సినిమాతో విజయేందర్ ఎస్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. కళ్యాణ్ మంతిన, భానుప్రతాప, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ సినిమా అక్టోబర్ 16న విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో టీమ్ ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఈవెంట్‌లో ప్రియదర్శి మాట్లాడుతూ.. "ఈ సినిమాతో 'జాతిరత్నాలు' కంటే రెట్టింపు నవ్వులు పంచి, ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇవ్వబోతున్నాం" అన్నారు. నిహారిక మాట్లాడుతూ.. "కథ వినగానే నాకు సరిగ్గా సరిపోతుంది అనుకున్నా. నా పాత్రకు చాలా ప్రాధాన్యం ఉంటుంది" అని చెప్పారు. చిత్ర సమర్పకుడు బన్నీవాస్ మాట్లాడుతూ.. "మిత్ర మండలి' చాలా మంచి కథ. అందరినీ నవ్విస్తుంది" అన్నారు.



# అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం అది

ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న చిత్రం 'థామ్మా'. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ సినిమా రొమాంటిక్ సినిమా ఇది. కొన్ని అతీంద్రియ శక్తులతో కూడిన ప్రేమే ముఖ్య కథాంశంగా తెరకెక్కిస్తున్న ఈ వినోదాత్మక చిత్రం అక్టోబర్ 21న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో టీమ్ ఈ సినిమా నుంచి ఇటీవల విడుదల చేసిన 'నువ్వు నా సొంతమా..' అంటూ సాగే పాటను విడుదల చేసింది. ఈ గీతంలో రష్మిక తన అందచందాలతో ఆకర్షించడమే కాకుండా డ్యాన్స్ మూమెంట్స్‌తో కట్టిపడేస్తోంది. అయితే, ఈ పాట విశేషాలను రష్మిక తాజాగా సోషల్‌మీడియా వేదికగా పంచుకుంది. కొన్ని సాంగ్ స్టిల్స్‌ను కూడా షేర్ చేసింది. విజయ్ దేవరకొండతో నిశ్చితార్థం అంటూ వస్తున్న వార్తలతో ఇప్పటికే ట్రెండింగ్‌లో ఉన్న రష్మిక తాజాగా చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. "మేము దాదాపు 12 రోజుల పాటు ఓ అందమైన ప్రదేశంలో థామ్మా చిత్రీకరణ జరిపాం.

# కార్తీక్.. స్మార్ట్ బాయ్!



నాగశౌర్య హీరోగా నటిస్తున్న పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. నూతన దర్శకుడు రామ్ దేసినా (రమేశ్) దర్శకత్వంలో శ్రీవైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. విధి కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో సముద్ర ఖని, నరేశ్ వీకే, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్‌కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, చమక్ చంద్ర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తాజాగా మేకర్స్ ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌లో నాగశౌర్య రగ్గడ్, ఇంటెన్స్ స్టైలిష్ అవతార్‌లో కనిపించాడు. 'నువ్వు బ్యాడ్‌బాయ్ అని చెప్పారు.. కానీ స్మార్ట్ బాయ్‌లా ఉన్నావ్..', 'మీరొచ్చింది నాకోసమేమో అని తెలుసుకొని కొడదామనుకున్నా.. కాదని తెలిసిందిగా.. కొట్టి తెలుసుకుంటా..' అంటూ సాగే డైలాగులు నాగశౌర్య మాస్ యాక్షన్ అవతార్‌ను ఆవిష్కరించేలా ఉన్నాయి.



# మోహన్‌లాల్‌కు ఆర్మీ పురస్కారం

ప్రముఖ సినీ నటుడు మోహన్‌లాల్ ఇటీవల దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆయనకు ఇప్పుడు మరో అరుదైన గౌరవం దక్కింది. భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది చేతుల మీదుగా 'సీవోఏఎస్ కమెండేషన్' కార్డు (ఆర్మీలో విశిష్ట సేవలు అందించిన వారికి ఇచ్చే పురస్కారం)ను మోహన్‌లాల్ అందుకున్నారు. ఓ లెఫ్టినెంట్ కల్నల్‌గా ఈ అవార్డును అందుకోవటం గర్వంగా ఉందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఉపేంద్ర ద్వివేది, ఆర్మీకి, టెరిటోరియల్ ఆర్మీకి ధన్యవాదాలు తెలిపారు. మోహన్‌లాల్ 2009 నుంచి టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్‌గా ఉన్నారు.

# కబడ్డీ ఆటగాళ్ల కథే బల్టీ




కబడ్డీ ఆట నేపథ్యంలో రాజకీయాలు, గ్యాంగ్‌స్టర్ కథలతో కలిపి వైవిధ్యంగా రూపొందిన ద్విభాషా చిత్రం 'బల్టీ'. ఇందులో షేన్ నిగమ్, ప్రీతి అస్రానీ, శాంతను భాగ్యరాజ్, సెల్వరాఘవన్‌తోపాటు 'ప్రేమమ్' డైరెక్టర్ ఆల్ఫోన్స్ పుదిరన్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఉన్ని శివలింగం దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం తమిళ, మలయాళ భాషల్లో విడుదలై, ప్రేక్షకుల విశేషాదరణ పొందింది. ఇప్పుడీ సినిమా ఎల్మా పిక్చర్స్ ద్వారా తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నెల 10న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఎల్మా పిక్చర్స్ సంస్థ అధినేత ఎన్ ఎథిల్ రాజ్ మాట్లాడుతూ.. "తమిళనాడు, కేరళ సరిహద్దులో ఉన్న వెలంపాళయంలో జరిగే ఔట్‌అండ్‌ఔట్ రా రస్టిక్ విలేజ్ డ్రామాగా ఉంటుందీ సినిమా.

# ఆ ఘటనల ప్రేరణతో కానిస్టేబుల్ తీశాం

"2007లో ఇదే నెలలో నేను నటించిన తొలిచిత్రం 'హ్యాపీడేస్' విడుదలై, నా కెరీర్‌నే మలుపు తిప్పింది. నా జీవితంలో అక్టోబర్ గుర్తుండిపోయింది. ఇప్పుడు ఈ సినిమా కూడా ఇదే నెల లో విడుదలవుతుండటంతో ఆ రోజులు గుర్తుకొస్తున్నాయి" అని హీరో వరుణ్‌సందేశ్ అన్నారు. వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా నటించిన చిత్రం 'కానిస్టేబుల్'. ఆర్యన్ సుభాన్ ఎస్‌కే దర్శకత్వంలో బలగం జగదీశ్ నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 10న విడుదలవు తున్న సందర్భంగా మూవీటీమ్ ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా వరుణ్ సందేశ్ మాట్లాడుతూ.. "సమాజంలో జరుగుతున్న అంశాల ప్రేరణతో మలిచిన చిత్రం ఇది" అన్నారు. దర్శకుడు ఆర్యన్ మాట్లాడుతూ.. "ట్రైలర్, పాటలకు వచ్చిన స్పందన సినిమా పట్ల మా నమ్మకాన్ని పెంచింది" అని చెప్పారు. "ఒక అమ్మాయికి అవమానం జరిగితే దాని పరిణామాలు ఎలా ఉంటాయి అన్న అంశాన్ని ఈ సినిమాలో చూపించాం. అమ్మాయిలు, తల్లిదండ్రులు తప్పకుండా చూడాల్సిన చిత్రమిది" అని నిర్మాత జగదీశ్ తెలిపారు. ఈ వేడుకలో



యువ హీరోలు అర్జున్, కార్తీక్‌రాజు, విశ్వ కార్తికేయ, చిత్రబృందం పాల్గొన్నా